జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,

డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో

కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com


www.jatheeyavaartha.com



శుక్రవారం | 28-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 523 పేజీలు: 4 వెల : రూ.7


# వైద్యులు.. దేవుళ్లు

* అవయవ దాన సేకరణలో జెమ్స్ పాత్ర అభినందనీయం * సినీ హీరో జగపతిబాబు * జెమ్స్‌లో ముగిసిన యుగ్మ-25 వేడుకలు * ప్రతిభావంతులకు అవార్డులు ప్రదానం * నారీశక్తి, డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ విడుదల * ఉత్సాహంగా పాల్గొన్న వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు * ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



శ్రీకాకుళం, నవంబర్ 27 (వార్త): వైద్యులు.. దేవుళ్లతో సమానమని సినీ హీరో జగపతిబాబు అన్నారు. ఎన్నో రోగాలతో ఆసుపత్రికి వెళితే.. నయం చేసి తిరిగి ఇంటికి పంపించే ప్రాణ రక్షకులను, వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి 15వ వార్షికోత్సవం సందర్భంగా కళాశాల డీన్ లక్ష్మీలలిత అధ్యక్షతన యుగ్మ-25 పేరిట నిర్వహించిన వేడుకలు గురువారం ముగిసింది. ముఖ్యఅతిథిగా జగపతిబాబు పాల్గొని వైద్యులు, విద్యార్థులు, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. అవయవదానంపై జెమ్స్ వైద్యులు ప్రజలను అవగాహన కల్పిస్తుండడం అభినందనీయమన్నారు. జెమ్స్ చీఫ్ మెంటార్ బొల్లినేని భాస్కరరావు మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. ఎన్నో రకాల వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే వారికి మంచి వైద్యసేవలు అందించడం మన బాధ్యతన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన వైద్యులు ఎక్కడెక్కడో సేవలు అందిస్తున్నారన్నారు. జిల్లా పోలీసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నారీశక్తి, మాదకద్రవ్యాల నివారణపై రూపొందించిన డ్రగ్స్ వద్దు బ్రో, తదితర పోస్టర్లను సినీ హీరో జగపతిబాబు, బొల్లినేని భాస్కరరావు, ఎమ్మెల్యే గొండు శంకర్, పోలీసు అధికారులు ఆవిష్కరించారు. జెమ్స్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో జెమ్స్ ఆసుపత్రి ఫౌండర్ డాక్టర్ సుధీర్, కార్యదర్శి అధ్విక్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ధనలక్ష్మి.. చిరంజీవి

* ఆమె మరణించి.. మరో నలుగురికి జీవం పోషింది

* హిపోక్సియా వ్యాధితో మృతి చెందిన ధనలక్ష్మి

* అవయవ దానానికి ముందుకువచ్చిన కుటుంబీకులు

శ్రీకాకుళం, నవంబర్ 27 (వార్త): హిపోక్సియా వ్యాధితో మృతి చెందిన ధనలక్ష్మి.. మరో నలుగురికి కొత్త జీవితాన్ని ఇచ్చి చిరంజీవిగా మారింది. వివరాల్లోకి వెళితే.. లావేరు మండలం గోవిందపురం పంచాయతీ పరిధి ఇజ్జాడపాలెం గ్రామానికి చెందిన ఇజ్జల ధనలక్ష్మి (17) మూర్ఛతో బాధపడుతోంది. ఆమెను జెమ్స్ ఆసుపత్రికి ఈనెల 22న కుటుంబీకులు వైద్యం నిమిత్తం తీసుకువచ్చారు హిపోక్సియా వ్యాధి బారిన పడటంతో ఆమె బ్రెయిన్‌డెడ్ అయిందని వైద్యులు తెలిపారు. కుటుంబీకులకు అవయవదానంపై జీవన్‌దాన్ ప్రతినిధులు, వైద్యులు అవగాహన కల్పించారు. వారి అంగీకారం మేరకు ఒక కిడీన్ని విశాఖపట్నంలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రులకు, మరో కిడ్నీ, కాలేయాన్ని జెమ్స్ ఆసుపత్రికి, ఊపిరితిత్తులను హైదరాబాద్‌లోని కిమ్స్‌కు కేటాయించారు. ఆమె మృతి చెంది మరో నలుగురి జీవితాల్లో వెలుగులు నింపిందని వైద్యులు పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది గురువారం ఆమె మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధ్రువపత్రాలు అందజేశారు.

## ఎదురెదురుగా వాహనాలు.. ఢీ

* జాతీయ రహదారిపై ఢీకొన్న ద్విచక్రవాహనాలు

* స్పాట్‌లో ఇద్దరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

* అతివేగమే కారణమంటున్న పోలీసులు

* రోడ్డున పడిన రెండు కుటుంబాలు

* కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మృతుల కుటుంబాలు



పలాస, నవంబరు 27 (వార్త): అతివేగం ఇద్దరి ప్రాణాలను కబళించేసింది. వారి కుటుంబాలను రోడ్డున పడేసింది. వివరాల్లోకి వెళితే.. పలాస మండలం గరుడకండి గ్రామ సమీప పాత జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు ఘటన స్థలంలో మృతి చెందారు. మరో యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులు పాతపట్నం మండలం సరళి గ్రామానికి చెందిన తలగాపు భీమారావు, తలగాపు వేణుగా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన యువకుడు సుశాంత్ (23) ఒడిస్సా రాష్ట్రం గజపతి జిల్లా ఆర్ ద్రమగిరి బ్లాక్ డేరబా గ్రామానికి చెందిన యువకునిగా పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాశీబుగ్గ





ఎస్ఐ నరసింహమూర్తి ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం పలాస ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జల్సాలకు అలవాటుపడి.. దొంగయ్యారు

* రాత్రివేళల్లో మోటారు సైకిళ్ల చోరీ

* మోటారు సైకిళ్ల చోరీ కేసులో పట్టుబడిన ఇద్దరు టెన్త్ విద్యార్థులు * వివరాలు వెల్లడించిన సీఐ విజయకుమార్

శ్రీకాకుళం/టెక్కలి, నవంబరు 27 (వార్త): ఇద్దరు పదో తరగతి విద్యార్థులు రాత్రివేళ పార్కింగ్‌లో ఉన్న మోటారు సైకిళ్లను చోరీలకు పాల్పడి, ఆ వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారని, వారిని అదుపులోకి తీసుకున్నామని టెక్కలి సీఐ విజయ కుమార్ తెలిపారు. గురువారం టెక్కలి సర్కిల్ కార్యాలయంలో ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. దొంగిలించిన వాహనాలను టెక్కలి రోటరీ నగర్ సాయి బాబా గుడి వెనుకనున్న ఖాళీ ప్రదేశంలో దాచిపెట్టేవారని, ఆతర్వాత వాటిని విక్రయించి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకునేవారన్నారు. ఈనెల 27న వారు దొంగిలించిన వాహనంపై వెళుతుండగా ఒలియసాగరం బ్రిడ్జ్ సమీపంలో పోలీసులు పట్టుకున్నారన్నారు. వారిని విచారన చేయగా ఐదు మోటారు సైకిళ్లు బయటపడ్డాయన్నారు. వారిని జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచామన్నారు.




## టెండర్ ప్రకటన

మందస ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం SR నెం. 123-మందస, దిగువ పేర్కొనబడిన నిర్మాణం కొరకు అర్హులైన కాంట్రాక్టు నుండి బిడ్లు కోరబడుచున్నవి.

01. అంచనా విలువ - 50 లక్షలు
02. కాంట్రాక్ట్ వ్యవధి - 6 నెలలు
03. కాంట్రాక్ట్ అర్హత - క్లాస్ 3 మరియు ఆపైన పనులకి సంబంధించి
04. షెడ్యూల్డ్ బిడ్ స్వీకరింపు తే 26.11.2025 ది ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పి.ఎ.సి.ఎస్. పనివేళల్లో
05. షెడ్యూల్డ్ బిడ్ స్వీకరింపు ముగింపు తే 30.11.2025 ది మధ్యాహ్నం 12 గంటల వరకు
06, షెడ్యూల్డ్ బిడ్ పరిశీలన ఆఖరి తే 03.12.2025 ది మధ్యాహ్నం 12 గం౹౹ల వరకు
07. సాంకేతిక మరియు ఫైనాన్షియల్ బిడ్ తెరుచు తే 06.12.2025 ది సాయంత్రం 4 గంటలకు

పైన తెలుపబడిన పనులు యొక్క టెండర్ డాక్యుమెంట్లు నిబంధనలు మరియు ఇతర వివరములు పొందుటకు ముఖ్యకార్యనిర్వహణాధికారి, పి.ఎ.సి.ఎస్. మందస సంఘం పేరు మీద రూ. 1000/- జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో గాని లేదా ఏదైనా షెడ్యూలు బ్యాంకుల్లో గాని డిమాండ్ డ్రాఫ్ట్ తీసి మందస సహకార సంఘం నందు అందజేయగలరు.

**ముఖ్య గమనిక:** ముఖ్యకార్యనిర్వహణాధికారి, పి.ఎ.సి.ఎస్. మందస వారికి భాగముల వారీగా విడదీయుట లేదా వాయిదా వేయుటకు లేదా ఏ ఇతర కారణాలు చూపించకుండా తిరస్కరించుటకు లేదా రద్దు చేయుటకు అధికారం కలదు.

**దుబ్బ శాంతయ్య,** ముఖ్యకార్యనిర్వహణాధికారి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

**తమిరియా భాస్కరరావు,** అధ్యక్షులు, మందస ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, మందస

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం



## మాక్ అసెంబ్లీలో మెరిసిన గుణచరణ్

**సారవకోట, నవంబరు 27(వార్త):** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీలో బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గుణచరణ్ మాస పాల్గొని ప్రముఖంగా నిలిచాడు. నియోజక వర్గ స్థాయిలో ఎంపికై తన ప్రతిభను ప్రదర్శించిన గుణచరణ్, స్థానిక విద్యా వ్యవస్థకు విశేష గౌరవాన్ని తీసుకువచ్చాడు. కార్యక్రమం అనంతరం పాఠశాలకు తిరిగి వచ్చిన గుణచరణ్‌ను మండల విద్యాశాఖ అధికారి మడ్డి వెంకటరమణ, కే.భూ లక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ భీమారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాము, ఎంపీటీసీ సభ్యులు మెండ మురళీకృష్ణ, అలాగే పాఠశాల సిబ్బంది ఘనంగా అభినందించారు. విద్యార్థులను ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో గుణచరణ్ చూపిన స్పష్టమైన చర్చా నైపుణ్యం, సమన్వయ సామర్థ్యం అందరి ప్రశంసలు అందుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు గుణచరణ్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనులపై అలసత్వమేల?

**-ఇంజనీరింగ్ అధికారులపై పలాస కౌన్సిలర్ల ధ్వజం**

**-భూకబ్జాలపై కమిషనర్ దృష్టి పెట్టాలి**

**-వాడి వేడిగా సాగిన మున్సిపల్ సమావేశం**





**పలాస, నవంబరు 27(వార్త):** పట్టణ ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించవలసిన మున్సిపల్ అధికార యంత్రాంగం అడుగడుగునా అభివృద్ధి పనులపై జీబ్రా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాలకవర్గంపై ప్రజలలో నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కౌన్సిలర్లు మూకుమ్మడిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం సాధారణ సమావేశం చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో 8 అంశాలతో కూడిన ఎజెండా ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రధానంగా మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికార యంత్రాంగం తీరుపై కౌన్సిల్ హాలులో సభ్యులంతా మూకుమ్మడిగా ధ్వజమెత్తారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలు గడిచిన గాని ఒక స్మశాన వాటిక లో చేపట్టిన అభివృద్ధి పనులు ద్రవ్య బిల్లు విషయంలో ఇంతవరకు ఆ ఫైల్ ఎక్కడుందో అధికారులకు ఎన్నిసార్లు సమావేశంలో ప్రశ్నించిన గాని తగిన సమాధానం చెప్పకుండా కొర్రీలు వేయడం ఎంతవరకు సబబు అని వైఎస్ఆర్ సీపీకి చెందిన కౌన్సిలర్లు దుర్గా శంకర్ పండ, పప్పల ప్రసాదు రెడ్డి, కర్రి మాధవరావు గట్టిగా కౌన్సిల్ సమావేశంలో నిలదీశారు. స్థానిక మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు ద్రవ్య బిల్లులు చెల్లించకపోతే అభివృద్ధి పనులు చేసేందుకు ఎలా ముందుకు వస్తారని, అదేవిధంగా మున్సిపల్ పాలకవర్గం ఆమోదం తెలిపిన పనులకు టెండర్లు ఎందుకు పిలవడం లేదని కౌన్సిల్ సభ్యులు ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై చైర్మన్ బాల గిరిబాబు జోక్యం చేసుకుంటూ.. ఇంతవరకు చేసిన అభివృద్ధి పనులపై తక్షణం పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ క్లియర్ చేయాలంటూ కమిషనర్‌కు సూచించారు. ఒక దశలో కౌన్సిలర్ దుర్గా శంకర్ పండ ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై గట్టిగా నిలదీయగా, సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ జోక్యం చేసుకుంటూ మున్సిపల్ అభివృద్ధి పనుల్లో నాణ్యత లేకపోతే సంబంధిత కాంట్రాక్టర్లకు ద్రవ్య బిల్లు ప్రక్రియపై ఆపితే అర్థం ఉంటుందని, కానీ సక్రమంగా అభివృద్ధి పనులు చేపట్టిన వాటిపై బిల్లులు మంజూరు చేయకపోతే, కొత్త టెండర్లకు ఎందుకు కాంట్రాక్టర్లు వస్తారని, ఈ విషయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలని సుతి మెత్తగా మాట్లాడారు. ఇంజనీరింగ్ శాఖ అధికారుల పనితీరుపై సభ్యులంతా గరంగరంగా ప్రశ్నల వర్షం కురిపిస్తుంటే.. చైర్మన్ బల్ల గిరిబాబు జోక్యం చేసుకొని కౌన్సిల్ హాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలను అర్థం చేసుకొని , వాటి పరిష్కారానికి తగ్గ రీతిలో చర్యలు తీసుకోవాలని తప్ప, రాజకీయ నాయకులు వలే తిరిగి ఎదురు ప్రశ్నలు సభ్యులకు వేయడం కౌన్సిల్ నిబంధనలను అతిక్రమించడమేనని, అధికారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సూచించారు. కౌన్సిలర్లకు అధికారులకు మధ్య సమన్వయం ఉండాలని, లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడతాయని , అందుచేత అధికారులు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ, స్థానిక మున్సిపాలిటీలో డి పట్టా భూములు కబ్జా జరుగుతున్నాయని, వాటిని నియంత్రించేందుకు కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ కర్రి మాధవరావు మాట్లాడుతూ, గత కొంతకాలంగా తన వార్డు చాలా భద్ర లో మున్సిపల్ వీధి దీపాలు పూర్తిగా పాడైపోయాయని, తక్షణం వాటిని మరమ్మతు చేయమంటూ అనేకమార్లు విన్నవించినప్పటికీ , మున్సిపాలిటీ పరిధిలో గల సచివాలయ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా తమ వార్డు పరిధిలో రెండు హ్యాండ్ బోర్లు పాడైపోయాయని , ఇంతవరకు వాటిని మరమ్మతు చేయలేదని ఆయన సభ దృష్టి తీసుకువచ్చారు. టిడిపి చెందిన కౌన్సిలర్ గురుటి సూర్యనారాయణ మాట్లాడుతూ, గతంలో తెల్ల రేషన్ కార్డు దారులకు ఇంటింటి మంచినీటి కొళాయి సబ్సిడీ కింద మంజూరు చేస్తామన్నారని, ఎంతవరకు ఆ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. అక్కుపల్లి రోడ్డు ప్రారంభంలో మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ మంత్రి సిధిరి అప్పలరాజు శంకుస్థాపన చేసిన శిలాఫలకాలు అక్కడ కనిపించడం లేదని అవి ఎక్కడ ఉన్నాయని, రోడ్డుకు అడ్డం అయితే పక్కన అయినా పెట్టి ప్రజా ప్రతినిధులను గౌరవించవలసిన అవసరం లేదా అని ప్రశ్నించారు. ఈ అంశంపై కమిషనర్ ఐ. శ్రీనివాసరావు మాట్లాడుతూ, తాను ఇటీవలే కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్నానని, కౌన్సిలర్లు వివిధ ప్రజా సమస్యలపై ప్రశ్నించిన అంశాలపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు నూతనంగా కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఐ. శ్రీనివాసరావు కి చైర్మన్ బల్ల గిరిబాబు తోపాటు కౌన్సిలర్ సభ్యులంతా సన్మానం చేశారు. ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, కౌన్సిలర్లు బెల్లాల శ్రీనివాస్, సనపల సింహాచలం, బోర చంద్రకళ, సప్ప ఆమోజీ, సవర సోమేశు, దువ్వాడ సత్యవతి, శార్వాణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులు



**మందస, నవంబరు 27(వార్త):** రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉందామని పల్లి సారథి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయుడు గుంట కోదండ రావు అన్నారు. కోదండరావు అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, ధృడ, అదృఢ లక్షణాలతో దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పరిపాలించే అవకాశం కల్పించిన గొప్ప రాజ్యాంగం అని పలువురు వక్తలు కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మన రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు బి.లక్ష్మీనరసింహవర్మ, డి.నిహార్ రాజ్, అక్షర, వైష్ణవిలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఎస్.పాపారావు, ఎం.హరినాథ్, ఎస్.విష్ణుమూర్తి, ఎస్.సీతమ్మ, కె.నాగభూషణ్, టి.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లింగ వివక్షతపై మానవహారం



**పలాస, నవంబరు 27(వార్త):** పలాస ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పలాస మండల అభివృద్ధి కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించారు. జాతీయ లింగ అవగాహనా ర్యాలీ ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడారు. లింగ సమానత్వం, మహిళా హక్కుల పరిరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచేందుకు నిర్వహించిన ర్యాలీ అని చెప్పారు. ఈ ర్యాలీ ద్వారా గ్రామస్థాయి, ప్రాంతీయ ప్రజలకు లింగ వివక్షను నివారించటం, స్త్రీల పట్ల సామాజిక అవగాహన పెంచటం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఆంగన్ వాడీ కేంద్రాలు, మహిళా సంఘాలు, సమాజంలో లింగ అనిష్టాలపై అవగాహన సృష్టించటం జరుగుతూ, మహిళల ఆత్మస్వావలం సాధనకు దారితీయాలని లక్ష్యం ఉండాలని చెప్పారు. . జాతీయ లింగ అవగాహనా ర్యాలీ స్త్రీల హక్కులు, లింగ సమానత్వం, మహిళా సాధికారత వంటి అంశాలపై సమాజాన్ని స్ఫూర్తి పరచడానికి, అవగాహన ముఖ్యం అని తెలిపే ఒక కార్యక్రమాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంత్ కుమార్, వెలుగు ఏపీఎం జాంబవతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ లత, అంగన్వాడి కార్యకర్తలు సంధ్య, లత తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు




**కంచిలి, నవంబరు 27(వార్త):** కర్తలి గ్రామంలో వెలసిన శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారికి గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విశేష పూజలు నిర్వహించారు. మార్గశిర మాసం తొలి గురువారం పురస్కరించుకొని లక్ష్మీదేవి పూజకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. కర్తలి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల అనేక గ్రామాల నుంచి అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యార్థులకు రక్త పరీక్షలు

**పలాస, నవంబరు 27(వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, జంతుశాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం సంయుక్తంగా సుమారు 140 మంది డిగ్రీ మొదటి సంవత్సర విద్యార్థులకు రక్త వర్గాల నిర్ధారణ, ఎత్తు-బరువు కొలతలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ రక్త వర్గం తెలుసుకోవడం అత్యంత అవసరమని, అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఇది ప్రాణరక్షణలో కీలకమని చెప్పారు. ఈ రక్త పరీక్షలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రక్తంలోని ఎ, బి యాంటీజన్లు,ఆర్ హెచ్ కారకాన్ని పరీక్షించి, విద్యార్థుల రక్త వర్గాన్ని గుర్తిస్తారని చెప్పారు. రక్త వర్గ పరీక్షలు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంలో సహాయపడతాయిని తెలిపారు. పరీక్షకు తగిన పద్ధతులు, తరచూ పాఠశాలలో వైద్య నిపుణుల చేత నిర్వహించడం జరుగుతుందాని అన్నారు. ఈ రక్త పరీక్షల తర్వాత పిల్లలకు తగిన ఆహారం, పోషకాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకుంటారని చెప్పారు. విద్యార్థుల వయస్సుకు అనుగుణంగా ఎత్తు, బరువు ఉండేలా ప్రతిరోజూ సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ బి. నరసింహులు, సైన్స్ విభాగ ఇన్చార్జ్ శ్రీనివాస పట్నాయక్, అధ్యాపకులు ఎంహెచ్ కె ప్రసాద్, బి. కోదండరావు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి. మధు తదితరులు పాల్గొన్నారు.



## ఆరాధ్యను అభినందించిన మంత్రి లోకేష్



**కంచిలి, నవంబరు 27(వార్త):** ఎమ్మెస్ పల్లి గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్ నుంచి అమరావతిలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ మాకు రాజ్యాంగ దినోత్సవ మాక్ అసెంబ్లీకి హాజరైన ఆరాధ్య పాణిగ్రాహిని అసెంబ్లీ ఆవరణలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలసి అభినందించారు. అలాగే మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ తెహరా సుల్తానా కూడా ఆరాధ్య పాణిగ్రాహిని అభినందించారు. మా అసెంబ్లీలో ఎమ్మెల్యే పాత్రలో రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాప్రతినిధిగా సమస్యలపై చక్కనైన హావభావాలతో మాట్లాడిన ఆరాధ్య విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివప్రసాద్ పేర్కొన్నారు. పాఠశాలలో గురువారం ఆరాధ్యతోపాటు గైడ్ టీచర్ సంకరమేషను ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సీదిరి



**పలాస, నవంబరు 27(వార్త):** పలాస మండలం చినంచల పంచాయతీలో వీరరామచంద్ర పురం (కొండవూరు) గ్రామానికి చెందిన కొందరు యువకులు అయ్యప్ప స్వామి మాల ధరించి శబరిమల యాత్ర ముగించుకొని రామేశ్వరంనకు వెళున్న మార్గ మధ్యంలో దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులును మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించి వారికి ధైర్యం చెబుతూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మాజీ మంత్రి తో పాటు వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు బొమ్మిడి దుర్యోధన, దువ్వాడ రవి, కోర్ల సంతోష్, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురం హైస్కూల్లో గ్రిక్స్ పోటీలు

**కంచిలి, నవంబరు 27(వార్త):** పెద్ద శ్రీరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నుంచి నిర్వహించిన బ్రిక్స్ పోటీలను మండల టిడిపి అధ్యక్షులు మాదిన రామారావు ప్రారంభించారు. మండలంలోని 13 హైస్కూల్ నుంచి విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. రెండు రోజులపాటు పాఠశాల ప్రాంగణంలో పలు క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు ఎంఈఓ లు శివరాం ప్రసాద్, చిట్టిబాబు, స్థానిక సర్పంచ్ సుమన్, జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు తదితరులు హాజరయ్యారు.



## విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత



**నరసన్నపేట, నవంబరు 27(వార్త):** ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అంతర పాఠశాలల గ్రిగ్స్ ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటలు ఆడటంతో ఆరోగ్యం కలుగుతుందని, ముఖ్యంగా ఆటలతో స్నేహబంధాలు మెరుగుపడతాయని పోటీ తత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా అవసరమని క్రీడలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు రాణించాలని ఆ దిశగా కృషి చేయాలని వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పొందర కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ దామోదర నరసింహులు, రాష్ట్ర రైతు కార్యదర్శి జల్లు చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, పిఎసిఎస్ చైర్మన్ ఇసా అప్పారావు, క్లస్టర్ ఇన్చార్జ్ గొద్దు చిట్టిబాబు, రావాడ కృష్ణ, పూతి రమణ, సర్పంచ్లు నాగేన సూరన్నాయుడు, డబ్బీరు కిరణ్, మానికల సూర్యనారాయణ, కొంక్యాన బాబ్జి, దుల్ల ఆనంద్, నాయకులు వెలుగు శ్రీరాములు, గొట్ట ధర్మ, కోట వెంకటరమణ, రాడ సుహాసిని, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతే ప్రభుత్వం ధ్యేయం : మామిడి



**మెళియాపుట్టి, నవంబరు 27(వార్త):** రైతన్నల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మండలంలో గల మర్రిపాడు సి గ్రామంలో గురువారం నాడు జరిగిన "రైతన్న మీకోసం "కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నాదని అనేక అంశాలపై మాట్లాడారు. స్థానిక ప్రజలు అందించిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పాతపట్నం ఎఎంసి చైర్మన్ ప్రతినిధి బైరిసింగి దినకర్, పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, స్థానిక సర్పంచ్ రవ్వల అనురాధ, రవ్వల గణపతి రావు, మాజీ మండల అధ్యక్షులు బైరిసింగి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనపాన రాజశేఖరరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు బస్వ పరమేశ్వర్ రెడ్డి, మహిళా నాయకురాలు ధరణి, మాజీ సర్పంచ్ బూర్లె లలిత కుమారి, జాడుపల్లి ఎంపీటీసీ ప్రతినిధి పైడి రాజు, తహశీల్దారు పాపారావు, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, అధికారులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే మేలైన దిగుబడి



**మందస, నవంబరు 27(వార్త):** రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే మేలైన దిగుబడి సాధించగలరని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన అన్నారు. బాలిగాం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సాగుభూమి ఉన్న రైతు కుటుంబాలు అందరికీ అన్నదాత సుఖీభవ పీఎంకిసాన్ పథకం ద్వారా రెండు విడతల్లో 14,000 వారి ఖాతాలకు జమ చేశారన్నారు. డబ్బులు ఎవరికైన జమ కాకుంటే రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో రైతన్నల మేలు కోసం ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే వ్యవసాయం లాభసాటిగా అవుతుందని, రైతులు ధాన్యం ఇచ్చిన 24గంటల్లోనే డబ్బులు జమ అవుతున్నాయన్నారు. దళారీ వ్యవస్థ నిర్మూలనే చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పెన్షన్లు 4000కు పెంచారని, తల్లికి వందనం, స్త్రీశక్తి పథకాలను అమలు చేశారన్నారు. పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, రైతులకు సకాలంలో సాగునీరు అందించిన ఘనత గౌతు శిరీష దక్కిందని తెలిపారు. విత్తనాలు ఎరువులు సకాలంలో అందించారన్నారు. పాడి రైతులకు గోకులాలు, పశువుల దాణా పంపిణీ, పశువుల ఆరోగ్య రక్షణకు సకాలంలో టీకాలు పంపిణీ చేయించారని, ఇది మన మంచి ప్రభుత్వమని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మామిడి తాతారావు, భావన ఢిల్లీశ్వరరావు, గున్న విక్రమ్, పొందూరు అశోక్, బెందళం షణ్ముఖరావు, సాంబమూర్తి, మాదిన శ్రీకాంత్, గున్న ప్రశాంత్, మహంతి పాపారావు, గున్న గోవిందరాజులు, గున్న జయరాం, గున్న రమణమూర్తి, వమరవెల్లి తులసీదాసు, కొండెర్పు ఉమాశంకర్, వమరవెల్లి బ్రహ్మ, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## మాక్ అసెంబ్లీలో మఖరజోల విద్యార్థిని 'నవ్యశ్రీ' ప్రతిభ

**-పలాస ఎంఎల్ఏగా అద్భుత ప్రదర్శన -సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందన**

**మందస, నవంబరు 27(వార్త):** ఆ విద్యార్థిని సామాన్య కుటుంబంలో జన్మించింది.. తల్లిదండ్రులు వృత్తిరీత్యా టైలర్స్.. కుమార్తెను మంచి చదువులు చదివించాలన్న సంకల్పంతో చక్కగానే చదివిస్తున్నారు.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆ విద్యార్థిని ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ మన్ననలు అందుకుంది. సామాన్య కుటుంబంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న తమ్మినాన నవ్యశ్రీ ప్రతిభ పట్ల అభినందనలు వ్యక్తమవుతున్నాయి. మందస మండలంలోని మఖరజోల గ్రామానికి చెందిన తమ్మినాన నాగేశ్వరరావు, హరిప్రియ దంపతులు తమ కుమార్తెను కాశీబుగ్గలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదవిస్తున్నారు. చిన్నప్పటి నుంచి చదువులో ముందుండే నవ్యశ్రీ మాక్ అసెంబ్లీకి పలాస ఎంఎల్ఏగా ఎంపికయ్యింది. ప్రస్తుత ఎంఎల్ఏ గౌతు శిరీషను అనుకరిస్తూ.. నవ్యశ్రీ అద్భుతంగా మాక్ అసెంబ్లీలో తన పాత్రను పోషించింది. ప్రజాసమస్యల పరిష్కారం, పాలనా అనుభవంతో దూసుకుపోతున్న శిరీషా మాదిరిగానే నవ్యశ్రీ మాక్ అసెంబ్లీలో చూపిన ప్రతిభపై సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆమెను మెచ్చుకున్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని చంద్రబాబు, లోకేష్ లు ఆకాంక్షినట్లు నవ్యశ్రీ తెలిపింది. ఓ చిన్న గ్రామంలో జన్మించిన నవ్యశ్రీ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడంపై గ్రామస్థులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నవ్యశ్రీకి అభినందనలు తెలిపారు.

## ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన రోణంకి



**నరసన్నపేట, నవంబరు 27(వార్త):** తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణంనాయుడు ముందుండి వ్యవహరించారు. ముఖ్యమంత్రి వర్యులు, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి %ఽ% మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యారు. ప్రజలకు ఎదురైన ఇబ్బందులను నేరుగా విని, సంబంధిత శాఖల అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర %=ఽదీ%, రోడ్లు %ఽ% భవనాలు, పెట్టుబడులు%–%మౌలిక సదుపాయాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి కూడా పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించారు. ప్రజలు ప్రతిపాదించిన సమస్యలను ఓర్పుతో విన్న రొనంకి కృష్ణంనాయుడు వాటిని సంబంధిత అధికారులకు వెంటనే ఫార్వర్డ్ చేస్తూ అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించారు. పార్టీ నేతలు, కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రజలకు సేవ చేయడం పట్ల తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని తెలిపారు. మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే కాక, ప్రభుత్వం%–%ప్రజల మధ్య ఒక కీలక వంతెనలా నిలిచింది.

## మార్పు కోసం ముందడుగు



**సోంపేట, నవంబరు 27(వార్త):** జెండర్ వ్యవస్థను రూపుమాపేందుకు మార్పు కోసం ముందడుగు పేరుతో సోంపేట వెలుగు అధికారుల ఆధ్వర్యంలో గురువారం సోంపేటలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపిఎం సనపల ప్రసాదరావు ఆధ్వర్యంలో పట్టణంలో గల కేఆర్ కళాశాల విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ స్త్రీ పురుష వివక్ష అనేది ఎంత మాత్రం సరికాదని పేర్కొన్నారు. అందరూ సమానమేనని గుర్తు చేశారు. మహిళల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ వివక్ష చూపవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జయశంకర్, గణపతి రావు, కళాశాల సిబ్బంది, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నిధానం నిర్మాణానికి శ్రీకారం



**కంచిలి, నవంబరు 27(వార్త):** శ్రీరాంపురంలో సింధుపోలమ్మ ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మరియు భవాని స్వాముల ఆధ్వర్యంలో సన్నిధానం నిర్మాణానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ప్రతి ఏటా అయ్యప్ప మాల ధరించిన భక్తులు మరింత సౌకర్యవంతంగా దీక్షలు చేపట్టేందుకు ఈ సన్నిధానం అవసరం లేచా నిర్మాణానికి నడుం బిగించారు. ఈ కార్యక్రమానికి రత్నాకర్ గురు స్వామి, రజినీకుమార్ దొలై గురు స్వామి ముఖ్యతిదులుగా పాల్గున్నారు.

## రేషన్ షాపుల్లో బియ్యానికి బదులు రాగులు

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

**శ్రీకాకుళం,నవంబరు27(వార్త):** జిల్లాలోని రేషన్ కార్డుదారులకు శుక్రవారం నుంచి డిసెంబర్ నెల కోటాలో బియ్యం బదులుగా మూడు కిలోల వరకు రాగులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం వెల్లడించారు. ప్రజలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ కార్డుదారులకు డిసెంబర్ కోటాలో బియ్యానికి బదులుగా మూడు కిలోల వరకు ఉచితంగా రాగులు అందించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాగులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి రేషన్ దుకాణంలో రాగుల పంపిణీకి ఏర్పాట్లు పూర్తయ్యాయని, లబ్దిదారులు తమ రేషన్ కార్డులతో సంబంధిత దుకాణాలకు వెళ్లి తీసుకోవాలని కోరారు.

## పీఎంపీలు ఆసుపత్రులు నడపకూడదు

**శ్రీకాకుళం,నవంబరు27(వార్త):** ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్లు (పీఎంపీ) హాస్పిటల్స్ నడుపరాదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.అనిత స్పష్టం చేశారు. పీఎంపీ అసోసియేషన్లతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టిషనర్లు ఎవ్వరూ కూడా ఇంజక్షన్లు చేయరాదన్నారు. ఎవరైనా జ్వరం, దగ్గు, జలుబులతో వస్తే, చిన్న చిన్న వైద్యం మాత్రమే చేయాలని, సెలైన్స్ పెట్టడం, కుట్లు వేయడం వంటి వైద్యం చేయరాదని, అలాగే ఇన్ పేషంట్ రోగులను ఉంచరాదని హెచ్చరించారు. ఏ రోగికైనా వారు వైద్యం చేస్తుండగా ప్రమాద పరిస్థితి ఏర్పడినట్లయితే పీఎంపీలపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# అత్యవసర పరిస్థితుల్లో జెమ్స్ సేవలు నిరుపమానం

**-ప్రమాద బాధితులకు సత్వర చికిత్సలో ముందుంటుంది**


**-ప్రశంసించిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**-జిల్లాకే తలమానికం**

**-ఎమ్మెల్యేలు బగ్గు, ఎన్ఈఆర్, మామిడి గోవిందరావు**

**-ఘనంగా 15వ వార్షికోత్సవం**





**శ్రీకాకుళం, నవంబరు 27(వార్త):** అత్యవసర పరిస్థితుల్లో జిల్లాలో ఎవరికైనా చికిత్స కోసం గుర్తొచ్చేది జెమ్స్ ఆసుపత్రి మాత్రమేనని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శ్రీకాకుళం సమీప రాగోలులో గల జెమ్స్ ఆస్పత్రి ఆవరణలో బుధవారం రాత్రి జరిగిన 15వ వార్షికోత్సవం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఇటీవల పలు ప్రమా దాలు జరిగితే, బాధితులను వెంటనే జెమ్స్ ఆస్పత్రికి పంపించామని గుర్తు చేశారు. జెమ్స్ వైద్యం బాగుందని, పేద ప్రజలకు నిత్యం అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, నడికుదిటి ఈశ్వరరావు, మామిడి గోవిందరావు మాట్లాడుతూ కొవిడ్ సమయంలో జెమ్స్ జిల్లా ప్రజలకు అందించిన సేవలను ప్రశంసించారు. జెమ్స్ మెంటార్, ఎమ్‌డీ బొల్లినేని భాస్కరరావు వైద్య, విద్య రంగాల్లో చేస్తున్న కృషి జిల్లాకు తలమానికంగా ఉందన్నారు. జిల్లా ఎస్పీ కె.మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జెమ్స్‌లో విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థి సేవా దృక్ప థాన్ని కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ముఖ్య, విశిష్ట అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జెమ్స్ సీఈవో బొల్లినేని అద్విక్, ప్రిన్సిపాల్ లక్ష్మీలలిత, అకడమిక్ డైరెక్టర్ కె.సుధీర్, మెడికల్ సూపరింటెండెంట్ అశోక్ రెడ్డి, మెడికల్ డైరెక్టర్ హేమంత్, సీఓఓ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సుస్థిర అభివృద్ధే లక్ష్యం

**ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ 54వ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ వజ్జ బాబూరావు**



**పలాస, నవంబరు 27(వార్త):** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సుస్థిరంగా అభివృద్ధి చెందడమే లక్ష్యమాని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు అధ్యక్షతన 53,54వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2021- 22 మరియు 2022- 23 ఆర్థిక సంవత్సరం సంబంధించిన ఆర్థిక లావాదేవీలను చైర్మన్ షేర్ హోల్డర్స్ కి వివరించారు. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరం సంబంధించిన ఫైనల్ ఆడిట్ రిపోర్ట్ ఏ. జి అడిట్ పూర్తి అయినందున వాటిని ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ఆర్థిక బలోపేతానికి అందరం కృషి చేద్దామని అన్నారు. కార్పొరేషన్ ఆర్థిక బలోపేతానికి రాష్ట్రంలో అందరు కృషి చేయాల్సిందిగా ఆహ్వానం పలుకుతోంది. ఇది రాష్ట్ర పరిశ్రమలు, ఎగుమతుల వృద్ధికి దోహదం చేసి ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపించడమే లక్ష్యమని తెలిపారు.ముఖ్యంగా రాష్ట్రంలో పరిశ్రమలను అభివృద్ధి చేసి, ఎగుమతులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక నిధుల ప్రవాహం పెరిగి, ఎంఎస్ ఎంఈలకు మద్దతు ఇవ్వడం, కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించడం కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఈ చర్యల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సుస్థిరంగా అభివృద్ధి చెందడమే లక్ష్యమని చెప్పారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, పెట్టుబడులు పెంచి ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో ముఖ్యమైనదని అన్నారు. 2025లో రాష్ట్రంలో పెట్టుబడులు మూడు రెట్లు పెరిగాయని, వివిధ కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టిన వివరాలు అందుబాటులో ఉన్నాయిని వెల్లడించారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ %ఽ% ఏం. డి డాక్టర్ శేఖర్ బాబు, ప్రభుత్వంచే నియమించిన షేర్ హోల్డర్స్ డిప్యూటీ సెక్రటరీ ఎస్. హనుమంతరావు, అసిస్టెంట్ సెక్రటరీ శివ నాగరాజేశ్వరి,అసిస్టెంట్ సెక్రటరీ) కంపెనీ సెక్రటరీ ఏం. వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ కరుణాకర్ రెడ్డి, మేనేజర్ హనుమాన్ నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీఆర్ పురంలో ఘనంగా ప్రారంభమైన గ్రిగ్స్ పోటీలు



**మందస, నవంబరు 27(వార్త):** గుడారిరాజమణిపురం (వీరగున్నమ్మ పురం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రిగ్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ గ్రిగ్స్ ఆటలు పోటీలు ప్రధానోపాధ్యాయుడు కె.రమణమూర్తి అధ్యక్షత వహించి, ప్రారంభించారు. ఆటలకు ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ, ఎంఈఓ-1 మర్రిపాటి లక్ష్మణరావు, ఎంఈఓ-2 మర్రిపాటి భాస్కరరావు, గ్రామ యువత హరీష్, గ్రామపెద్ద హేమారావుచౌదరి, జిల్లావ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు పి.ట విటయ్య హాజరయ్యారు. సభలో ప్రధానోపాధ్యాయుడు రమణమూర్తి మాట్లాడుతూ జీఆర్ పురం హైస్కూల్లో ఎప్పుడూ కూడా గ్రిగ్స్ పోటీలు జరగలేదని, మా టైంలో చేస్తున్నందుకు మా గర్వంగా ఉందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ స్కూల్లో జరగడం మాకు ఆనందంగా ఉందని, ఆటలతో ఆరోగ్యం పెరుగుతుందన్నారు. ఎంఈఓ లక్ష్మణరావు మాట్లాడుతూ క్రీడాలతో ఐక్యత పెరుగుతుందని, మంచి స్నేహబంధం ఏర్పడుతుందన్నారు. మొదటి రోజు ఆటల్లో జూనియర్ బాలుర కబడ్డీ విభాగంలో హరిపురం, లొహరిబంద, బాలికలు వాలీబాల్ విభాగంలో జూనియర్స్ కేజీబీవీ జీ.ఆర్ పురం, జడ్.పి.హెచ్.ఎస్ జి.ఆర్ పురం, సీనియర్ వాలీబాల్ బాలికలు, కేజీబీవీ జీఆర్ పురం, జడ్పీహెచ్ఎస్ జీ.ఆర్ పురం, బాలికల ఖోఖో సీనియర్ విభాగంలో కేజీబీవీ మందస, గురుకులం మందస, ఖోఖో జూనియర్ బాలికలు విభాగంలో జడ్పీహెచ్ఎస్ పీఎస్ పురం, కేజీబీవీ జీ.ఆర్ పురం టీములు నియోజకవర్గం స్థాయి గ్రిక్స్ పోటీలకు అర్హత సాధించాయని పీడీ సవర రామారావు చెప్పారు.



## పలాస యూనిట్ ఏపీ ఎన్జీజీవోస్ అధ్యక్షుడిగా బోనెలగోపాల్ ఏకగ్రీవం



**పలాస, నవంబరు 27(వార్త):** పలాస యూనిట్ ఏపీ ఎన్జీజీవోస్ అధ్యక్షులుగా బోనెల.గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కాశీ బుగ్గ హైస్కూల్ దరిలో అసోసియేషన్ భవనము నందు ఏపీ జి జీవోస్ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా ఏకగ్రీవంగా డిప్యూటీ అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ కమిషనర్ రాయి వేణుగోపాల్ శ్రీకాకుళం టౌన్ అధ్యక్షులు బొత్స శ్రీనివాసరావు కోపరేటివ్ అధికారి శ్రీ కె రవికుమార్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం జిల్లా అధ్యక్షులు హనుమంతు.సాయిరాం ఆధ్వర్యంలోఏకగ్రీవంగా జరిగాయి. పలాస యూనిట్ అధ్యక్షులుగా బోనెల.గోపాల్ కార్యదర్శి బి. ఉపేందర్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ పట్నాయక్, ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరావు, ట్రెజరర్ గా ఉదయ్ శంకర్ పాత్రో, ఉపాధ్యక్షులు సద్గుణబాబు, కొర్ల కళ్యాణ్ బాబు, వి త్రివేణి, యు లత, జాయింట్ సెక్రెటరీ బాలు, ప్రగడగిరి, ఏకగ్రీవము ఎన్నికయ్యారు. ఈసందర్భముగాజిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజలు ప్రభుత్వానికి మధ్య సంక్షేమ పథకాలు ప్రభుత్వం ఉద్దేశించే ప్రతి పనిని చేస్తూ వారిదిగా ఉంటున్నారు. ఎన్నికల్లో పాల్గొన్న ఉద్యోగస్తులు అందరూ సంఘటితముగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ సభ్యులు కే. జయ రావు, రాధాకృష్ణ, జానకిరామ్, సత్యనారాయణ కే తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలపై అప్రమత్తం

**శ్రీకాకుళం, నవంబరు27(వార్త):** కోస్తా జిల్లాల్లో రానున్న నాలుగు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ధాన్యం సేకరణపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, సంక్షేమ వసతి గృహాలు, ఆర్టీజిఎస్, ప్రజా సానుకూల దృక్పథం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో గురువారం ఎపి సచివాలయం నుండి ఆయన వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల ధాన్యం తడవకుండా కలెక్టర్లు రైతులను అప్రమత్తం చేయాలని, ఒకవేళ తడిసిన ధాన్యంపై ఫిర్యాదులు వస్తే, ఆ కారణంగా రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించాల్సి వస్తే, సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, గన్నీ బ్యాగులు, టార్పాలిన్ల కొరత లేకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లాలో గోనె సంచుల కొరత లేదని సీఎస్‌కు తెలియజేశారు. జిల్లాలో వసతి గృహాల్లో నిర్మిస్తున్న మరుగుదొడ్ల వివరాలను గురించి వివరించారు. అన్న క్యాంటీన్లు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలపై మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సహా పలు శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మోటారు యాక్సిడెంట్ కేసులో బాధితులకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించండి

**శ్రీకాకుళం, నవంబరు27(వార్త):**మోటారు ప్రమాదం కేసులో బాధితులకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, స్థానిక న్యాయ సేవా సదన్ కోర్టు ఆవరణంలో ఆయన గురువారం పోలీసు అధికారులతో మోటారు యాక్సిడెంట్ కేసులలో గల బాధితులపై చర్చించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధితుల యొక్క క్లెయిమ్ లను త్వరితగతిన చెల్లించుటకు గల మార్గాలను గురించి విశ్లేషించి సమీక్షించారు. యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో బాధితుడికి సహాయం చేయకపోవడం పోగా నిర్లక్ష్యంగా వదిలి వెళ్లిపోవడం సరికాదని అలాంటి వారిని విడవరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, ఆర్డీఓ కార్యాలయం నుండి ఆర్. ఈశ్వరమ్మ, డిప్యూటీ తాసిల్దార్ పాలకొండ, డి ఎం నాగేంద్ర ప్రసాద్, ట్రాఫిక్ పోలీస్ సిఐ వి రామారావు, సి ఆర్ బి ఎఎస్ఐ, పి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546